
# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

స్నానం చేసి దండెంమీద లుంగీ ఆరేస్తూ ఆకాశంలో నక్షత్రాల్ని, ఈ లుంగీకున్న చిల్లుల్ని లెక్కబెట్టడం ఎవరివల్లా కాదనిపించింది పానకాలుకి. అయినా ఆ ప్రయత్నం చాలాసార్లు చేసి విసుగేసి మానుకున్నాడు. వందశాతం నీతి నిజాయితీ ఉన్నవాడి నిలువెత్తు ఫోటో తీయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వాళ్లు ఏళ్ల తరబడి వెతకి వెతకి పానకాలు దగ్గరకు రావాల్సిందే. వాడి నిలువెత్తు ఫోటో తీసుకుని వెళ్లవలసిందే. వాడిమీద వాడికున్న నమ్మకం అలాంటిది. వీడి ఓవర్ కాన్ఫిడెన్స్ తగలెయ్య అని మా వానపల్లి హెడ్‌మాస్టారు చాలా సార్లు అన్నారు.




వాడి నిజాయితీ గురించి తెలిసినవాళ్లు "ఒరేయ్ పానకాలూ!" అంటూ రకరకాల పనులు పురమాయించేవారు. శ్రీరామనవమినాడు పానకాలు తయారుచేసి పంచే టైములో పుట్టాడని వాళ్ల నాన్న వీడికి పానకాలు అని పేరు పెట్టాడు. ఎవర్కైనా సహాయం చేయడమంటే వాడికి ఎంతో ఇష్టం. సహాయం అంటే ధన సహాయం అనుకునేరు. గేస్ సిలిండర్లు సైకిల్‌కి కట్టుకుని ముక్తేశ్వరం నుండి తీసుకురావడం, ఆటోల్ని పిల్చుకురావడం, ఎవరైనా బస్‌కి వెళుతుంటే వాళ్ల సామాన్లు పట్టుకుని బస్ ఎక్కించడం, స్కూల్ నుంచి పిల్లల్ని తీసుకురావడం, ఒక్కటేమిటి చదువుకు సంబంధంలేని అన్ని పనులు చేయడం వాడికి సరదా. వాళ్లు ఇచ్చే పదీ పరకా తీసుకుని సంతోషపడడం, ఇవ్వకపోయినా సంతోషపడడం పానకాలుకి అలవాటయిపోయింది.

సూర్యుడు ఈ రోజుకి ఇక చాలన్నట్లుగా పడమరవైపు వెళ్లిపోయాడు. నల్లని మేఘాలు బడిపిల్లలు బయటకు వచ్చినట్లు పైకి వస్తున్నాయి.



## యుగంధర్‌లో హన్సిక

సీనియర్ హీరోయిన్లతోపాటు చివరికి కుర్రహీరోయిన్లు కూడా ఐటమ్ నంబర్లు చేయడానికి తెగ ఉత్సాహపడుతున్నారు. ప్రభాస్ హీరోగా రూపొందే పాత 'యుగంధర్' (అమితాబ్ 'డాన్'కి రీమేక్) కొత్త సినిమాలో ఓ పాటకి డాన్స్ చేయబోతోందిట హన్సిక. హిందీలో 'దీవానా దీవానా..' అనే ఈ పాటను కొత్త 'హిందీ డాన్'లో అయితే కరీనాకపూర్ చేసింది. నాటి 'యుగంధర్'లో 'నా పరువం.. నీకోసం' అనే ఆ పాటలో జయమాలిని డాన్స్ చేసింది. మరిప్పుడు హన్సిక ఎంత బాగా డాన్స్ చేస్తుందో చూడాల్సిందే మరి.




చెరువు మీంచి చల్లగాలి ఆ గట్టుమీదే ఉన్న గడ్డిపువ్వుల్ని పలకరిస్తున్నట్లుగా ఉంది. అవి రెక్కలింత చేసుకుని అటూ ఇటూ తలలూపుతున్నాయి. నేను రెడీ అన్నట్లుగా ఓ వాన చినుకు నేలమీదపడి ఇంకిపోయి కనబడకుండా పోయింది. దాన్ని వెతుక్కుంటూ వంద వేల చినుకులు బయలుదేరాయి. సైకిల్ స్టాండువేసి పక్కనే వున్న పాకలోకి వెళ్లి నిలబడ్డాడు పానకాలు. వర్షం బయటకన్నా పాకలోనే ఎక్కువ పడుతోంది. పాకలోంచి అప్పుడప్పుడు దగ్గు వినిపిస్తోంది.

ఆ పాక గంగారాంది. ముప్పై ఏళ్లక్రితం గంగారామ్ అంటే తెలియని వారు ఆ చుట్టుపక్కల ఉండేవారుకాదు. ఆయన జమిందారు వంశస్తుడు. ఆయన దగ్గరున్న బంగారాన్ని పోగుగా వేస్తే ఆ పోగుమీంచి గోడ ఎక్కి అవతలికి దూకవచ్చునని మా నాన్న అనేవాడు. అతిశయోక్తి అనిపించినా కొంతలో కొంత నిజం. ఆయనకి పిల్లలు లేకపోవడంతో తనకున్న ఆస్తులన్నిటినీ అనాథ శరణాలయానికి, బడులు కట్టించడానికి, గ్రంథాలయాలకి, వెంకన్నబాబు గుడి మరమ్మత్తులకు ఖర్చు చేసేవాడు. భార్య ఏడాది క్రిందట కాలధర్మం చెందింది. ధనం ఉన్నంతవరకు పైకి ఎత్తిన జనం అది లేకపోయేటప్పటికి గంగారాంని పట్టించుకోవడం మానేసారు. ప్రస్తుతం గంగారాంగారు అంటే ఎవరు? అనే పరిస్థితి ఏర్పడింది. దానికి కారణం ఆయన ఖర్చుపెట్టిన ధనానికి తగ్గట్టుగా ప్రచారం చేసుకోకపోవడమే. నెరిసిన గడ్డం, చిరిగిన బట్టలు, పూరిపాక, కొద్దిపాటి పొలం... ఇవన్నీ ఆయన మిగుల్చుకున్న ఆస్తులు. అందుకే గతం తెలియని ప్రస్తుత తరంవారు ఆయన్ని గడ్డం గంగారాం అని పిలుస్తారు. ఆయన పలుకుతారు కూడా.

మరోసారి దగ్గు గట్టిగా వినిపించడంతో లోపలకు వెళ్లి "అయ్యగారూ! ఎలా వుంది?" అని అడిగాడు పానకాలు పక్కనేవున్న కూజాలోంచి మంచినీళ్లు అందిస్తూ.

"ఫర్వాలేదురా పానకాలు" గ్లాసు చేతికిందిస్తూ అన్నారు గంగారాం గారు.

"ఒరేయ్ పానకాలూ! నీకు ఖాళీ ఉన్నప్పుడు ఆచార్యులుగారింటికి వెళ్లి దగ్గుకి మందు ఇస్తానన్నారు తీసుకురా" అన్నారు పేపరు చదువుతూ.

"కొబ్బరిబొండాలేమన్నా దింపమంటారా సామీ" అడిగాడు పానకాలు.

"ఓ పాతిక బోండాలు దింపి పదిహేను ఆచార్యులుగారింట్లో ఇచ్చి మిగతావి నువ్వు తీసుకుపో" అన్నారు పేపర్లోంచి తల తిప్పకుండానే.

సరేనని తలవూపి ఆ పక్కనే వున్న చుట్ట, అగ్గిపెట్టె ఆయనకు అందించాడు. ఆయన చుట్ట కాలుస్తున్నప్పుడు ఆ దర్జా చూస్తుంటే జస్టిస్ చౌదరి సినిమాలో రామారావును చూసినట్లు వుంటుంది. ఆయన్ని అలా చూడడం పానకాలుకి భలే సరదా.

"ఒరేయ్ పానకాలూ! రేపు సాయంత్రం నువ్వు ఒకసారి రావాలి. నీతో ఒక విషయం మాట్లాడాలి, మర్చిపోకు" ఆఖరి దమ్ములాగి చుట్ట పీక క్రింద పడేస్తూ అన్నాడాయన.

పానకాలు సరేనంటూ తల వూపి బయలుదేరాడు.

★★★

శివాలయం దగ్గరవున్న వంతెన మీద నిలబడ్డాడు పానకాలు. గోదావరి వేగంగా ప్రవహిస్తోంది. వంతెనమీంచి తన ముఖం చూసుకున్నాడు. పదేళ్ల క్రిందట పానకాలు ముఖానికి ఇప్పటి పానకాలు ముఖానికి నక్కకి నాగలోకానికి వున్నంత తేడా ఉంది. అప్పుడు బుగ్గలు బూరెల్లా ఉండేవి. ఇప్పుడు గాలితీసిన బుడగల్లా ఉన్నాయి. అప్పుడు జుట్టు నల్లకందిరీగల తుట్టెలా ఉండేది, ఇప్పుడు తాటిటెంక పీచులా ఉంది. అప్పుడు ఆడపిల్లలు తనకేసి కొంటెగా చూసేవారు. ఇప్పుడు తను వారిని చూస్తే కొట్టేలా ఉన్నారు.

ఇరవైలో పడ్డవాడికి, నలభైలో పడ్డవాడికి తేడా కొట్టొచ్చినట్లుగా తెలుస్తుంది పానకాలుకి. దూరంగా వంతెన ప్రక్కనేవున్న కాలువగట్టుమీద ఏదో కనబడింది. ఆసక్తిగా దానివైపు చూసాడు. వంతెన దిగి కాలువగట్టు మీదకి వచ్చాడు.

అది పర్సు అని గుర్తించాడు. వెంటనే అందుకుని తెరిచాడు. అందులో పది వంద రూపాయల నోట్లు ఉన్నాయి. వాటిని చూసి పానకాలు కళ్లు తిరిగి కాలువలో పడేవాడేగానీ నిలదొక్కుకుని అటూ ఇటూ చూసి ఆ నోట్లు జేబులో కుక్కుకున్నాడు. పర్సును కాలువలోకి విసిరేసాడు.

డబ్బు జేబులో పడేసరికి మనసు గాలిపటంలా అయిపోయింది. వెయ్యి రూపాయలకి ఎంత బలం ఉందో అర్థమవడానికి పానకాలుకి ఎంతో సమయం పట్టలేదు.

అంతవరకూ తన ఆధీనంలో వుండే మనసు అదుపులోలేని గుర్రమయిపోయింది.

అద్దె సైకిల్ తీసుకుని రావులపాలెం వెళ్లి మంచి హోటల్‌లో కాలుమీద కాలు వేసుకుని దర్జాగా కూర్చున్నాడు. పొగలు కక్కే పూరీ, అలవాటు ప్రకారం అరకేజీ కూర తిన్నాడు. రెండు లీటర్ల సాంబారులో రెండు ఇడ్లీ వేసుకుని తిన్నాడు. స్ట్రాంగ్ కాఫీ తాగాడు. సర్వర్‌కి బిల్లుతోపాటు రెండు రూపాయల టిప్పు కూడా ఇచ్చి వాడిని ఆశ్చర్యంలో ముంచెత్తాడు. రోడ్డు మీద టాటా బిర్లా వారసుడిలా నడవసాగాడు. మనసు పక్కనే వున్న స్వీటు షాపుమీదకు పోయింది.

పాతిక రూపాయలు పెట్టి బాదం హల్వా, పాలకోవాబిళ్లలు కొన్నాడు. గోదావరి బ్రిడ్జి మీదకు వెళ్లి అక్కడ ప్రకృతిని ఆస్వాదిస్తూ ఫలహారాలు పుచ్చుకుని చేతులు దులుపుకున్నాడు. బ్రిడ్జి గోడమీద రిబ్బను కట్టుకుని డాన్సు చేస్తున్న అమ్మాయి సినిమా పోస్టర్ కనిపించగానే సినిమాకి వెళితే బావుంటుంది అనుకున్నాడు.

ఓ అరగంటలో సినిమా హాల్లో దూరి రెండుగంటల్లో బయటపడ్డాడు. ఆ తరువాత రోజు కూడా ఇలాగే ఎంజాయ్ చేసాడు. కానీ ఊరు మాత్రం అమలాపురం. రెండు రోజుల తరువాత ఖర్చంతాపోను జేబులో రెండు రూపాయలు మిగిలింది. సైకిల్‌కి గాలి కొట్టించి షాపువాడికి ఓ రూపాయి ఇచ్చాడు.

"బాబుగారూ! ఓ రూపాయి వుంటే వెయ్యండి బాబూ పుణ్యం వుంటుంది. రెండురోజుల నుంచి కడుపు ఖాళీగా ఉంది" అంటూ ఓ ముష్టివాడు అడుక్కుంటున్నాడు. వాడి చేతిలో మిగిలిన రూపాయివేసి చేతులు దులుపుకుని మళ్లీ పాత పానకాలు అయిపోయాడు.

డబ్బు ఖర్చయిపోయాక పానకాలుకి దాని విలువ ఏమిటో అర్థమయింది. డబ్బున్న చాలామంది ప్రవర్తన ఎందుకిలా వుంటుందో అర్థమయింది. డబ్బు లేకపోతే మనిషికి ఏపాటి విలువ వుంటుందో కళ్లకు కట్టినట్లుగా తెలిసింది.

డబ్బే మనిషికి విపరీతమైన బలాన్ని ఇస్తుందని, డబ్బు లేకుంటే విపరీతమైన నీరసం వస్తుందని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడు.

***

ఆ రోజు శనివారం. వెంకన్నబాబు గుడి జనంతో కిటకిటలాడుతోంది. పానకాలు దేవుడికి దండం పెట్టుకుని వచ్చి గుడి మండపంలో కూర్చున్నాడు.

పూజారిగారిచ్చిన కొబ్బరిచిప్ప ముక్కలు చేసి తింటున్నాడు. ప్రతి శనివారం దేవుడి డిబ్బీలో రెండురూపాయలు వేసేవాడు. ఈరోజు మాత్రం అర్థరూపాయి వేసాడు.

డబ్బుమీద ఆప్యాయత పెరిగిందనిపించింది. మండపం గోడ మీద కాకి కొబ్బరిముక్కని తింటోంది.


అంతవరకూ పక్కనే ఏమీ తెలియనట్లున్న మరో కాకి క్షణాల్లో ప్రక్కదాని నోట్లో కొబ్బరిముక్క ఎగరేసుకుపోయింది. మనిషికి ఈ కాకికీ పెద్ద తేడా లేదనిపించింది.

గుడి బయటకు వచ్చి అటూ ఇటూ చూస్తుంటే గొర్రెలు తోలుకునే ఏసోబు "ఒరేయ్ పానకాలూ! నిన్న గడ్డం గంగాధరంగారు రమ్మంటున్నార్రా" అన్నాడు.

వెంటనే ఆయన దగ్గరకు బయలుదేరాడు.

చుట్ట వెలిగించి అటూ ఇటూ పచార్లు చేస్తూ చెప్పడం మొదలుపెట్టాడు గంగారాంగారు.


"ఒరేయ్! పానకాలూ! నువ్వు నిజాయితీ వున్నవాడివి. అందుచేత నీకు ఒక ముఖ్యమైన పని అప్పగిస్తున్నాను. నువ్వు దాన్ని నిర్విఘ్నంగా పూర్తి



## హాలోమేన్

స్పెయిన్‌లో ఇటీవల శాన్‌ఫెర్మిన్ ఫెస్టివల్ జరిగినప్పుడు ఒక స్ట్రీట్ మెజీషియన్ హాలోమేన్‌గా ప్రదర్శన చేసినప్పుడు అతనితో ఒక పిల్లవాడు కరచాలనం చేసాడు.

-తటవర్తి



చేస్తావన్న నమ్మకం నాకుంది'' అంటూ ఓ చిన్న చెక్కపెట్టెని బల్లమీద పెట్టారు. ''నా భార్య తిరుపతి వెంకటేశ్వరస్వామికి నిలువుదోపిడీ ఇస్తానని మొక్కుకుంది. అది ఆవిడ బ్రతికుండగా తీర్చలేదు. ఇప్పుడు నాకు వయస యిపోయింది. ఆవిడ పోయేముందు ఈ విషయాన్ని మరీ మరీ చెప్పింది. ఆవిడ కోరిక తీర్చడానికి నా వయస్సు, ఆరోగ్యం సహకరించడంలేదు. అందుచేత నువ్వు వెంటనే బయలుదేరి తిరుపతి వెళ్లి ఆ వెంకటేశ్వరుడి హుండీలో ఈ పెట్టెలోవున్న మూటని వేయాలిరా'' అంటూ చెక్కపెట్టెని అందించారు గంగారాంగారు.


''తప్పకుండా రేపే బయలుదేరుతాను'' ఆ పెట్టెను అందుకుంటూ అన్నాడు పానకాలు.

ఆయన లోపలకు వెళ్లి వంద కాగితాలు తెచ్చి వాడి చేతిలో పెట్టారు. ఆయనకి వీడ్కోలు చెప్పి బయలుదేరాడు. పెట్టె చాలా బరువుగా వుంది.



## త్రిష ఆనందం

ప్రస్తుతం త్రిష ఆనందసాగరంలో మునిగి తేలుతోంది. కారణం- కమల్‌హాసన్ చిత్రం 'మర్మయోగి'లో అవకాశం రావడమే. ఈ సినిమాలో తన పూర్తి సత్తాని నిరూపించుకోవాలని భావిస్తోందిట. కొత్తగా ఏ సినిమానీ త్రిష ఒప్పుకోవడం లేదు. ఎందుకంటే 'మర్మయోగి' కోసం బల్క్ డేట్స్ కావాల్సి వుంటుంది. అందుకనే తన డేట్స్ ఖాళీగా వుంచుకునే ప్రయత్నాల్లో వుందిట త్రిష.




ఎడమచేతిలో పట్టుకున్న పెట్టెను కుడి చేతిలోకి మార్చుకున్నాడు పానకాలు.

★★★

ఆదివారం ఉదయం తిరుపతి ప్రయాణమయ్యాడు పానకాలు. రాజమండ్రి వెళ్లి అక్కడినుండి తిరుపతి రైలు ఎక్కుదామని అనుకున్నాడు. రాజమండ్రి బస్సెక్కాడు. ఆరేడుమందికి మించిలేరు. కిటికీ ప్రక్కనే కూర్చున్నాడు. ఎదురుసీట్లో పాతికేళ్లు దాటిన వ్యక్తి సెల్‌ఫోన్లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు.

తెల్ల చొక్కా, పాంటు వేసుకున్నాడు. చొక్కా జేబులోంచి 500 రూపాయల నోట్లు స్పష్టంగా కనబడుతున్నాయి. చేతి వేళ్లకున్న నాలుగు ఉంగరాలు చేతివేళ్లు సాగిపోయేంత పెద్దగా ఉన్నాయి.

అతని సంభాషణనిబట్టి అతను కోటీశ్వరుడనీ, డబ్బు జబ్బు బాగా ముదిరిందని అర్థమయింది. అతనిని చూసాక పానకాలుకి డబ్బుమీదకి ధ్యాస పోయింది. సరిగ్గా అక్కడే ఆ సెకనులోనే ఒక దుష్ట ఆలోచనకి బీజం పడింది.

కాలువగట్టుమీద దొరికిన వెయ్యిరూపాయలు వాడికి డబ్బు రుచి చూపించాయి. డబ్బు సంపాదించడం ఎలా? లేడికోసం వేచి వున్న పులిలా వాడి మనసు డబ్బుకోసం కాచుకుని కూర్చుంది. సరిగ్గా అప్పుడే పానకాలు దృష్టి గడ్డం గంగారాంగారిచ్చిన పెట్టెమీద పడింది. వచ్చిన ఆలోచన తప్పనుకోలేదు.

దేవుడంటే ఆ క్షణంలో భయం పోయింది. దేవుడనేవాడు అసలు ఉన్నాడా? లేడా? హేతువాదిలా ప్రశ్నించుకున్నాడు. వాడి అవసరాన్నిబట్టి దేవుడు లేడనుకున్నాడు. విచక్షణాజ్ఞానం కోల్పోయాడు. గంగారాంగారిచ్చిన నిలువుదోపిడీని తెలివిగా దోచాలనుకున్నాడు. ఆయన తనమీద వుంచిన నమ్మకాన్ని నిలువెత్తు గోతిలో పూడ్చేయాలని నిర్ణయించుకున్నాడు. పెట్టెను ఆప్యాయంగా పట్టుకున్నాడు. రాజమండ్రిలో దిగేసరికి సన్నగా చినుకులు ప్రారంభమయ్యాయి.

బస్టాండ్‌కి దగ్గరగా వున్న ఒక లాడ్జిలో దిగాడు. అంతవరకూ తెరవని పెట్టె తెరిచాడు. ఆ పెట్టెలో పసుపుగుడ్డతో చుట్టిన ఒక మూట వుంది. ఆ మూట విప్పాడు.

ధగధగ మెరిసే నగలు. వడ్డాణం, కాసులపేరు, గొలుసులు, గాజులు వంటివి ఓ పన్నెండు వరకు ఉన్నాయి. కరెంటు పోయింది. అంతా చిమ్మచీకటి.

ఉన్నట్టుండి ఒక మెరుపు మెరిసింది. ఆ వెలుగులో నగలు మెరిసిపోయాయి. ఇంతలో కరెంటు వచ్చింది. పానకాలు తన్మయత్వంతో వాటిని తడిమాడు. ఆప్యాయంగా వాటివైపు చూసాడు. నగలను ముద్దు పెట్టుకుని యధావిధిగా మూటకట్టి పెట్టెలో పెట్టేసాడు. బస్టాండ్ దగ్గరే వున్న మంగలి షాపులో గుండు చేయించుకుని స్వీటు షాపులో ఓ పాతిక లడ్డూలు కొని లాడ్జికి వచ్చి వాటిని పది పెద్ద లడ్డూలుగా తయారుచేసి వానపల్లి బయలుదేరాడు.

ఊరు చేసేసరికి వర్షం నెమ్మదిగా తుఫానుగా మారింది. ఆకాశం చిల్లులు పడ్డట్టుగా వర్షం పడుతోంది. ఇల్లు చేరి తల తుడుచుకుంటూ కిటికీ దగ్గర నిలబడ్డాడు పానకాలు.

పక్కనేవున్న పాకలోంచి రత్తాలు వచ్చి ''ఎప్పుడొచ్చావయ్యా? దర్శనం అదీ బాగా జరిగిందా?'' టీ గ్లాసు అందిస్తూ అడిగింది.

టీ తాగి ప్లాస్టిక్ కవర్‌లోంచి ఓ లడ్డూ తీసి రత్తాలు చేతిలో పెట్టాడు పానకాలు. రత్తాలు ఎంతో భక్తిగా ఆ లడ్డూని అందుకుని కళ్లకద్దుకుంది.

"ఒరేయ్ పానకాలూ! తిరుపతి వెళ్లినవాళ్లు కూసింత ప్రసాదం పొడి పెట్టడం చూసానుగానీ ఇంత పెద్ద లడ్డూను ఇవ్వడం చూడలేదురా. నిన్ను నిజంగా ఆ వెంకన్న బాబు చల్లగా పదికాలాలు చూడాలి నాయనా" అంటూ వెళ్లిపోయింది.

చేసింది వెధవ పనయినా ఎన్ని పొగడ్తలో అనుకున్నాడేమో పానకాలు చిన్నగా నవ్వుకున్నాడు.

ప్రసాదం ఎవరెవరికి పంచాలో కొని తెచ్చిన ప్లాసిక్ కవర్లు తీసి వాటిల్లో దొంగ లడ్డూలు పెట్టాడు పానకాలు. ఆ పని చేస్తున్నంతసేపూ వాడి చేతులు వణుకుతూనే వున్నాయి. చేసింది తప్పని వాడికి తెలుసు. 'ఉదయాన్నే వీటిని అందరికి ఇచ్చేయాలి. లేకుంటే పాడయిపోతాయి' అనుకుని రాజమండ్రి నుంచి తెచ్చిన పలావు పొట్లాం విప్పి పది నిముషాల్లో దాన్ని ఖాళీ చేసి నిద్రకు ఉపక్రమించాడు పానకాలు. తుపాను రెట్టింపయిందిగానీ తగ్గుముఖం పట్టలేదు.

దొడ్లో చెట్టుమీద వున్న కాకి గూడు కింద పడినట్లుంది. కాకులు గోలగా అరుస్తున్నాయి.

తెల్లవార్లూ తన ప్రతాపం చూపెట్టిన వానదేవుడు సెలవుమీద వెళ్లిపోయాడు.

ప్రసాదం సంచి చేతిలో పెట్టుకుని రోడ్డెక్కాడు పానకాలు. రాత్రి తుపానుకు సాక్షిగా ఊరంతా చిందరవందరగా వుంది. ఎవరి పనుల్లో వాళ్లు బిజీగా ఉన్నారు.

ప్రసాదం పట్టుకుని ముందుగా గడ్డం గంగారాంగారింటికి వెళ్లాడు పానకాలు. ఇంటి ముందు ఓ పదిమది జనం ఉన్నారు. అక్కడ కూర్చున్న ఏసోబుని పిల్చి విషయం ఏమిటని అడిగాడు.

"అయ్యో నీకు తెల్వదా? గడ్డం గంగారాంగారు నువ్వు తిరుపతి వెళ్లిన రాత్రే పోయార్రా" అన్నాడు..

పానకాలు అవాక్కయిపోయాడు. ఏడ్చాడు, తల బాదుకున్నాడు. తను చేసిన అన్యాయానికి కుమిలిపోయాడు. ఒక మంచి మనిషికి తను తీరని అన్యాయం చేసాడు. నమ్మినవారిని నట్టేట ముంచాడు. తప్పు చేయాలంటే అలవాటు ఉండాలి.

అలవాటులేని వ్యక్తి తప్పు చేస్తే చేసిన తప్పును తలచుకుని కుమిలిపోవడం మినహా అతను చేసేదేమీ ఉండదు.

"పాపం.. పానకాలంటే గంగారాంకి గొప్ప గురి. పోతూ పోతూ పానకాలు వచ్చాడా? అంటూనే పోయాడు" ఎవరో ఏడుస్తూ అంటున్నారు.

పానకాలు స్వతహాగా మంచి వ్యక్తి. కాలువగట్టున దొరికిన డబ్బు వాడికి జబ్బులా అంటుకుంది.

పానకాలు ఏడ్చాడు, బాగా ఏడ్చాడు. కన్నీళ్లు అయిపోయేంతవరకూ ఏడ్చాడు. గుండుమీద బాదుకుని ఏడ్చాడు. దొంగలడ్డూలు కాలువలోకి విసిరేసి ఇంకా ఏడ్చాడు.

గుడిలోకెళ్లి వెంకన్నబాబు ముందు మౌనంగా గుడ్లనీరు కుక్కుకున్నాడు. వెంకన్నబాబు పాదాలు చూస్తూ చేసిన తప్పుకు క్షమించమన్నాడు. గుడి మండపంలో కూలబడ్డాడు.

ఇంతలో ప్లీడరు జగన్నాధంగారు వచ్చి "ఒరేయ్ పానకాలూ! నువ్వంటే గడ్డం గంగారాంగారికి ఎంత అభిమానమురా. పోయే ముందు నన్ను పిలచి 'ప్లీడరుగారూ! నాకున్న ఆస్తి ఈ పాక, రెండు ఎకరాల పొలం. ఈ రెండింటినీ పానకాలు పేర రాసేయండి' అని సంతకాలు అవీ కానిచ్చేసారు. నేను సంతకాలు తీసుకుని వెళ్లానో లేదో ఆయన గుటుక్కుమన్నాడు మహానుభావుడు. అటువంటాయన అభిమానానికి పాత్రుడవయిన నువ్వు నిజంగా అదృష్టవంతుడివిరా" అంటూ కాగితాలు పానకాలు చేతిలో పెట్టబోయారు.


"వద్దు సామీ! నాకు ఆ కాగితాలు వద్దు. గంగారాంగారితో మాట్లాడాలి. ఒక విషయం చెప్పాలి. చెప్పి ఆయన కాళ్లమీద పడి క్షమించమని అడిగి చచ్చిపోవాలి, చచ్చిపోవాలి, నేను పూర్తిగా చచ్చిపోవాలి" అని పిచ్చివాడిలా అరుచుకుంటూ వెళ్లిపోయాడు పానకాలు.

పాపం... గంగారాంగారు పోవడంతో పానకాలు పిచ్చాడయిపోయాడని ఊరి జనం అనుకున్నారు.

ఆ రోజు రాత్రి నగల పెట్టెని కాలువలో పడేసాడు పానకాలు. నగల పెట్టె మునిగిపోయింది.

అలవాటులేని తప్పు చేసిన పానకాలు మాత్రం మర్నాడు కాలువలో శవమై తేలాడు.

★



## బ్లేక్ బీచ్

హాలీడే బీచ్‌లు సాధారణంగా ఎర్రగానో, తెల్లగానో అందంగా ఉంటాయి. కానీ గోవాలోని పనాజీలో కరాంజలం బీచి తారు కాలుష్యంవల్ల చెత్త పేరుకుని పోవడంవల్ల ఇటీవల బ్లేక్‌బీచ్‌గా తయారయింది. దాంతో టూరిస్టులు భయపడిపోయి అక్కడి రావడం మానుకున్నారు.

-తటవర్తి

